సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 19, జనవరి 2024 పేజీలు - 8


## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : జనతా టీవీ -2024 నూతన క్యాలెండర్‌ను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో జనతా టీవీ స్టాఫర్ షానూర్ బాబా,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా గౌరవ అద్యక్షులు చిన్నాబత్తిని. వత్యాస్,శ్రీనివాస్,పాషా తదితరులు పాల్గోన్నారు.

# సవాలుగా మారిన పార్లమెంట్, పంచాయితీ ఎన్నికలు

- ఎత్తుకు పై ఎత్తులు.....సవాలుగా తీసుకున్న కాంగ్రెస్
- అసెంబ్లీ ఎన్నికలతో మారిన పార్టీల బలాబలాలు
- ఫుల్ జోష్‌లో కాంగ్రెస్ నేతలు
- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న బిఆర్ఎస్
- గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న బిజెపి
- అందరి దృష్టి లోక్ సభ ఎన్నికలపైనే....!





**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

2024 సంవత్సరంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు పార్లమెంట్ ఎన్నికలు సవాలుగా మారాయి. ఒకే ఏడాదిలో పార్లమెంట్ ఆ తర్వాత జరిగే పంచాయితీ ఎన్నికలను ప్రధాన పార్టీలు ఎదుర్కోవాల్సి వుంటుంది. 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మంచి ఫలితాలు రాగా, బిఆర్ఎస్, బిజెపి కి చేదు అనుభవం ఎదురైంది. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచకోగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఒక్క సూర్యాపేట నియోజకవర్గం మాత్రమే గెలుచుకుంది. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఫుల్ జోష్ లో ఉన్నారు. ఎలాగైనా నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవాలని బిఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. కాంగ్రెస్ మాత్రం ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ గతంలో మాదిరిగా రెండు పార్లమెంట్ స్థానాలను ఛాలెంజ్‌గా తీసుకొని మరో సారి గెలుస్తామని ధీమాతో ఉన్నారు. బిజెపి గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఈ ఏడాది జరగబోయే పార్లమెంట్, గ్రామ పంచాయితీ ఎన్నికలను కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకం కానుండగా బిఆర్ఎస్, బిజెపి పార్టీకి సవాలుగా నిలువనున్నాయి. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని గెలుచుకోవా లని కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తుంది. పార్లమెంట్ ఎన్నిక ల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు తమ రాజకీయ వ్యూహాలకు ఇప్పుడే పదును పెడుతున్నాయి. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో వ్యవహరించిన అనుభవాలను, ఎదురైన సవాళ్ళను దృష్టిలో పెట్టుకొని ఆచి తూచి అడుగులు వేయాలని మంత్రులు పేర్కొంటున్నట్లు తెలుస్తుంది. అధికారం కూలిపోయిన బిఆర్ఎస్ కూడా మాజీ ఎమ్మెల్యేలు పార్టీ ఇన్‌చార్జిలకు ఇటీవల హైదరాబాద్‌లో వరుస సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. బిజెపి కూడా కేంద్ర మంత్రులను ఇన్‌చార్జిలు గా నియమించి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. పార్లమెంట్ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్నట్లు తెలుస్తుంది. ఈ ఎన్నికల విషయంలోనూ ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను అప్పుడే పరిశీలించడం మొదలుపెట్టాయి. అయితే పార్లమెంట్ ఎన్నికల తర్వాతే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. వాస్తవానికి ప్రస్తుత గ్రామ పంచాయితీల గడువు జనవరి నెలాఖరుతో ముగియనుంది. షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే జనవరి చివరి వారంలో గాని ఫిబ్రవరి మొదటి వారంలో గాని పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ స్థానానికి ఎవరిని నియమించాలనే విషయంలో ప్రధాన పార్టీలు అభ్యర్థుల వేటలో ఉన్నాయి. గెలిచే సత్తా కలిగిన గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. అన్ని వర్గాల ఓటర్లను ప్రభావితం చేయగల అభ్యర్థుల పేర్లను ప్రధాన పార్టీలు పరిశీలిస్తున్నాయి.

# ఎంపిఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ పనులకు అడ్డగింపు





చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వేలిమినేడు గ్రామంలో ఎంపిఎల్ కంపెనీ శుక్రవారం నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని గ్రామ ప్రజలు, అఖిలపక్ష నాయకులు ఎంపీఎల్ కంపెనీ ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడం జరిగింది. శుక్రవారం జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను అడ్డుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రజలను చదరగొట్టే క్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు రోడ్డుపైన బైఠాయించి మాకొద్దు ఎంపీఎల్ కంపెనీ అని నినాదాలు చేయడం జరిగింది. నల్గొండ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి ఎంపిఎల్ పరిశ్రమ వద్దకు చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి శాంతింప చేసే ప్రయత్నం చేశారు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాఅబిప్రాయ సేకరణ జరగనివ్వమని గ్రామస్తులు హెచ్చరించారు. ప్రాణాలైనా వదులుకుంటాం కానీ కంపెనీ పనులు జరగనివ్వమని నినాదాలు చేస్తూ కంపెనీ ముందు బైఠాయించడంతో పోలీసులకు గ్రామ ప్రజలకు, అఖిలపక్ష నాయకులకు మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది ఈ క్రమంలో డిఎస్పి కలగా చేసుకొని గ్రామ ప్రజలకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ప్రజల అభిప్రాయం మేరకే కంపెనీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది రేపు జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు పాల్గొని మీ యొక్క అభిప్రాయాలు తెలపాలని వారిని కోరారు. దాంతో గ్రామ ప్రజలు శాంతించి వేనుతిరగడం జరిగింది. ఎంపిఎల్ కంపెనీ వద్ద స్థానిక సీఐ మహేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఉప సర్పంచ్ మహంకాళి మచ్చేందర్, మాజీ సర్పంచ్ కొలను సతీష్, అరూర్ శ్రీశైలం, బక్క శేఖర్, బైకానీ నాగరాజు,దేశ బోయిన నరసింహ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామకష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ సమావేశాలు విజయవంతం చేయాలి

- రామకష్ణ సేవా సమితి అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్, ప్ర'దాన కార్యదర్శి దేవులపల్లి సుబ్రమణ్య శర్మ

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః రామకష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ ఐదవ వార్షిక మహోత్సవ సమావేశాలను విజయవంతం చేయాలని రామకష్ణ సేవా సమితి అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్, ప్ర'దాన కార్యదర్శి దేవులపల్లి సుబ్రమణ్య శర్మ అన్నారు.గురువారం పట్టణంలోని రామకష్ణ సేవా సమితిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రామకష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ ఐదవ వార్షిక మహోత్సవం ఈనెల 20న టౌన్‌హాల్‌లో ఉదయం విద్యార్డుల సదస్సు, సాయంత్రం యువజన సదస్సు ఈ నెల 22న ఉదయం ఉపాద్యాయ సదస్సు, సాయంత్రం తల్లిదండ్రుల సదస్సు నిర్వహించబడునని కావున వార్షిక సదస్సులలో విద్యార్డులు,మేదావులు, ఉపాద్యాయులు, పుర ప్రముఖులు పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రామకష్ణ సేవా సమితి సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు,కామిశెట్టి నందయ్య, అనిల్‌కుమార్,ఉపేందర్‌రెడ్డి, రాఘవ రావు,ప్రసాద్, శ్రీ'దర్‌రెడ్డి, శివయ్య, రామలింగయ్య, గురుస్వామి, పాల్గొన్నారు.

బెల్ట్ షాపుల నిషేదం పై

# మునుగోడు ఎమ్మెల్యే నిర్ణయం కొన్ని వేల జీవితాలకు మలుపు



- పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి
- బెల్ట్ షాపుల నిషేదం పై నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకాలు
- బెల్ట్ షాపుల నిషేదంపై మహిళలు గ్రామ గ్రామాన ర్యాలీలు, హర్షాతిరేకాలు
- మునుగోడు ఎమ్మెల్యే నిర్ణయం కొన్ని వేల జీవితాలకు మలుపు
- ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా ఏకతాటి పైకి వస్తున్న మహిళలు

వివరాలు 2లో

# పేద ప్రజలు గర్వించతగ్గ వ్యక్తి ఎన్టీఆర్

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దాం

### టిడిపి చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి హన్ను బాయి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : స్వర్గీయ నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి పురస్కరించుకుని గురువారం చౌటుప్పల్ పురపాలక పరిధి ఎలిమినేటి మాధవరెడ్డి భవనంలో టిడిపి చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి హన్నుబాయి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని, ఔనత్యాన్ని ప్రపంచమంతా చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు. తెలంగాణ లో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. తెలంగాణలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా చైతన్యవంతులు అయ్యారని పేర్కొన్నారు. పేదల కోసం వృద్ధాప్య పింఛన్, పక్క ఇళ్ల నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు పెట్టి పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న మహానేత ఎన్టీఆర్ అని వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సిలువేరు నరసింహ, నల్ల పర్వతాలు యాదవ్, మాధగోని అశోక్ గౌడ్, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, వహీద్, కోటేశ్వర్, సుంకరి జంగయ్య గౌడ్, వర్కాల వెంకటేశం, చెరుకు అశోక్ గౌడ్, చెవగోని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

***కోదాడ :*** కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా



నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండురంగారావు, పెదనాటి వెంకటేశ్వరరావు, గంట సత్యనారాయణ, పోటు రంగారావు, మార్తి మాధవరావు, కనగాల నాగేశ్వరరావు, మల్లెల వెంకట సుబ్బారావు, సామినేని రమేష్ పాల్గొన్నారు.

***కోదాడ టౌన్ :*** టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముత్తినేని సైదేశ్వరరావు, నంబూరి సూర్యం, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, బయ్యా నారాయణ, కోదాటి గురవయ్య, ఉన్నం హనుమంతరావు, వెంకటనర్సయ్య, కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, హబీబ్, రాంబాబు, గుళ్లపల్లి రమేష్, ముంద్రా రామారావు, బాబా షర్ఫుద్దీన్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, వీరయ్య, రాము నాయక్, సూరిబాబు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా కన్నెకంటి వెంకటేశ్వర చారి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పివీ శ్యామ్ సుందర్ రావు అనుమతితో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం చేతుల మీదుగా నియామక పత్రాన్ని, కన్నెకంటి వెంకటేశ్వర చారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, నకిరేకల్ అసెంబ్లీ కన్వీనర్ మైళ్ళ నరసింహ, కో కన్వీనర్ మద్దూరి ప్రభాకర్ రావు, నాయకులు కొమ్ము యాదయ్య,కట్కూరి బిక్షపతి, సిందం లింగయ్య, కోనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గొరిగే బీరప్ప, కానుకుర్తి అంజయ్య, ఏలూరి రవి, యాదసు లక్ష్మణ్, చిన్నపాక స్వామి, అంజయ్య, శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కన్నెకంటి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ తనను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన్నందుకుగాను, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావుకు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

## క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన కంచర్ల




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జె.శ్రీశైలం, బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ జి.నారాయణ రెడ్డి, ప్రచార కార్యదర్శి మందడి శంకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నాయకులు సుంకరి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నిషేదం పై

# మునుగోడు ఎమ్మెల్యే నిర్ణయం కొన్ని వేల జీవితాలకు మలుపు

మునుగోడు, మేజర్‌న్యూస్ : బెల్ట్ షాపుల నిషేదంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో కొన్ని వేల జీవితాలకు మలుపు తిరిగింది అని పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో స్వచ్ఛందంగా మహిళలు ఏకతాటి పైకి వచ్చి పెద్ద ఎత్తున పాల్గొని వీధి వీధి తిరుగుతూ బెల్టు షాపులు నిషేధిద్దాం మన గ్రామంలో ప్రశాంత వాతావరణ నెలకొల్పుదాం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాప్ నిషేదం పై గ్రామ గ్రామాన మహిళలు ర్యాలీలు తీస్తూ, హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. అనంతరం గ్రామ కూడలి వద్ద బెల్టు షాపులను నిషేధించాలని నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో నియోజక వర్గం వ్యాప్తంగా బెల్ట్ షాపుల నిషేధించాలంటూ మహిళలు ఏకతాటి పైకి వస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నిషేధించాలంటూ గ్రామస్తులు, మహిళలు ర్యాలీ తీస్తూ బెల్ట్ షాపులను నడిపే వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళలు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీతో ర్యాలీలు తిస్తూ పెద్ద ఎత్తున నిరజానాలు తెలుపుతున్నానని తెలిపారు. బెల్ట్ షాపులు మూసివేయ్యాలని ఇటీవల కొరటికల్ గ్రామంలో రాత్రి సమయంలో గ్రామస్థులతో సమావేశమైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామస్థులతో మహిళలతో ప్రమాణం చేయించారని బెల్టు షాపుల నిర్మూలనకు మహిళలతో ఒక కమిటీగా ఏర్పటు చేశాం అన్నారు. బెల్ట్ షాపుల నిషేదం పై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజక వర్గం వ్యాప్తంగా తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని గ్రామస్తులు మహిళలు కోరుతున్నారన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి బెల్ట్ షాపుల నిషేధంపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, స్థానిక ఎస్పై చందా వెంకటేశ్వర్లు,కొంపెల్లి సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాతరాజు సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ మండల యువజన అద్యక్షులు నక్క వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యదర్శిగా వనం అంజయ్య



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన వనం అంజయ్యను నియమిస్తు బిజెపి అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు అనుమతితో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం వనం అంజయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వనం అంజయ్య మాట్లాడుతూ తనను బిజెపి జిల్లా కార్యదర్శిగా నియమించిన, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావుకు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశంకు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నకరకంటి మొగులయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన ఓటరు, సవరణల కొరకు దరఖాస్తులు

## తహసిల్దార్ యాదగిరి రెడ్డి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రేపు, ఎల్లుండి స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ఉన్నందున నూతన ఓటరుగా, సవరణల కొరకు దరఖాస్తులు ఆయా పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తహసిల్దార్ యాదగిరి రెడ్డి తెలిపినారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరినారు.

# కాంగ్రెస్ పార్టీ న్యూ ఇయర్ క్యాలెండర్ల ఆవిష్కరణ

## ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే పద్మావతి ఆవిష్కరించారు. పార సీతయ్య, కందుల కోటేశ్వరరావు, కంబాల ప్రసాద్, పాలూరి సత్యనారాయణ, సైదా నాయక్, బాల్ రెడ్డి, యాకూబ్, తోట శ్రీను, గందం యాదగిరి, షాబుద్దీన్, మురళి పాల్గొన్నారు.



## చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా సుర్కంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో

# రోగులకు పండ్ల పంపిణీ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక పరిధి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు చైర్మన్ తనయుడు వెన్ రెడ్డి శివ చేతుల మీదగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుర్కంటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. భగవంతుని ఆశీర్వాదంతో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు కలకాలం సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. మునుముందు ప్రజా ప్రతినిధిగా ఉన్నతమైన పదవులను పొందాలని కోరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే చౌటుప్పల్ మున్సిపాలిటీని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అభివృద్ధిలో ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్, చింతల సాయిలు మల్కాపురం నరసింహ, శామకూర రాజయ్య పాల్గొన్నారు.

# 9వ వార్డులో ఘనంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధి 9వ వార్డులో గురువారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పుట్టినరోజు సందర్భంగా యువజన కాంగ్రెస్ మున్సిపాలిటీ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చైర్మన్ వెన్ రెడ్డి రాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ అభివృద్ధి ప్రదాత మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఆ భగవంతుడి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుప డుతున్న చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మలిగే మల్లేశం, ఎరుకల సాయి గౌడ్, బొంగు రమేష్ గౌడ్ ప్రజలు పాల్గొని చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నామినేషన్ కార్యక్రమములో పాల్గోన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ః తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్ధులుగా కాంగ్రేస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన బల్మూరి వెంకట్,మహేష్ కుమార్ గౌడ్ల నామినేషన్ కార్యక్రమములో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోన్నారు.



## తెలియజేసిన గౌడ సంఘం నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో

# మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త, గౌడ సంఘం నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్ శాలువా కప్పి పూలమాలతో చైర్మన్ వెన్ రెడ్డి రాజును ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ అభివృద్ధి ప్రదాత మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఆ భగవంతుడి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడుతున్న చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కామ్రేడ్ మారోజు వీరన్న 62వ జయంతిని జయప్రదం చేయండి

## సిపియూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఇండియా విప్లవ సిద్ధాంతకర్త, పోరాట నిర్మాత దళిత బహుజన సామాజిక విముక్తి వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ మారోజు వీరన్న 62వ జయంతిని ఈనెల 31వ తారీఖున సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే జయంతి సభ కు తుంగతుర్తి మండలం నుండి ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపియుఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న స్తూపం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి జయంతి కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడినారు. వీరన్న విద్యార్థి దశ నుండి విద్యార్థి యువజన ఉద్యమాలను నిర్మిస్తూ ఉస్మానియా క్యాంపస్ పి.డి.యస్.యు వీరన్నగా పేరుగాయించాడు అన్నారు. దళిత నా దండు కట్టకుంటే బతకలేము అని నిలదించి దళిత ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. మలిదశ తెలంగాణ పోరాటానికి తెలంగాణ మహాసభను స్థాపించి బహుగోళిక తెలంగాణలో బహుజన రాజ్యం స్థాపించాలని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మట్టపెల్లి లింగయ్య, మట్టపెల్లి యాదయ్య, రాజబోయిన రాజేష్, దగ్గుల ఐలయ్య, బాల వెంకట్రాములు, ఎర్ర సత్యం, కొండా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం



నిడమానూరు, మేజర్ న్యూస్ ః నిడమానూరు తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం డీలర్స్‌తో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ డీలర్‌లు సమయ పాలన పాటిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ఇంకా తదితర అంశముల పై డీలర్‌లకు సూచనలు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పార్లమెంట్ బిజెపి ఎన్నికల సన్నాహక సమావేశంను శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్‌లో భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంధరాపు లింగస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిధులుగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ ఉప్పల్ శాసన సభ్యులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్,భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాటలాడుతు నూతన ఓటర్ల నమోద్‌ను నిర్వహింపచేయాలని,పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటర్ల నమోద్,గ్రామాలకు వెళ్ళి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించాలని,వికాస్ యాత్ర,మూడోవ సారి మోడి ప్రదాన మంత్రి–మేధావుల సదస్సులు,బూత్ స్వశక్తి కరణ్ కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, అసెంబ్లీ అభ్యుర్ధులు ఆరుట్ల దశమంత రెడ్డి,పడాల శ్రీనివాస్, చలమల్ల కృష్ణారెడ్డి, నకిరేకంటి మొగిలయ్య తదితరులు పాల్గోన్నారు.

# ప్రదాన మంత్రి నరేంద్ర మోడి పిలుపులో భాగంగా భువనగిరిలో



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః ఈనెల 22వ తేదిన అయోద్యలో రామ మందిరం ప్రారంబోత్సవ కార్యక్రమము సందర్బంగా భారత ప్రదాని నరేంద్ర మోడి పిలుపు లో భాగంగా శుక్రవారం భువనగిరి పట్టణంలోని హనుమాన్ శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంను శుభ్రం చేసారు. ఈ కార్యక్రమములో బిజెపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పాల్గోని మాటలాడుతు దేశంలోనే అతి పెద్ద గొప్పగా శ్రీరాముని ఆలయంను నిర్మించిన ప్రదాన మోడికి కృతజ్ఞతలు తెల్పారు. ఈ సందర్బంగా ప్రతి గ్రామములో ఉన్న ఆలయాలను శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం బాస్కర్,పడాల శ్రీనివాస్,రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రదాన కార్యదర్శి జగన్‌మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్,మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ,కౌన్సిలర్లు రత్నపురం బాలరాం,ఉదయగిరి విజయ్,సుమా వుంకటేశ్వర్లు,కవిత నర్సింహచారి,ఉడుత బాస్కర్,పట్నం కపిల్ పాల్గోన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన జడ్పీ చైర్మన్



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ లో ఎమ్మెల్యే పద్మావతిని జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు హాజరై ఎమ్మెల్యే పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య


### ఆదర్శ పాఠశాల వసతి గృహంలో

## ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

### సమస్యల వలయంలో ఆదర్శ పాఠశాల గురుకుల హాస్టల్ విద్యార్థులు

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు



వలిగొండ, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం గురుకుల ఆదర్శ పాఠశాలలోని హాస్టల్లో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హాస్టల్లో ఉన్న విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడుతూ వెంటనే హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. రోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిన అవసరం ఉన్నా పురుగులు పట్టిన అన్నం తినే పరిస్థితి కనిపిస్తా ఉన్నది రోజు ఇక్కడ ఉన్న వంటల్లో పురుగులు వస్తున్నాయని చెప్పినా బియ్యం మాత్రం ఇవ్వే పంపడం జరుగుతుందన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా కనీసం హాస్టల్లో వాష్ రూమ్ లో డోర్లు సరిగా లేక వాటర్ ట్యాప్‌లు పనిచేయక ఫ్యాన్లు సరిపడలేక విద్యార్థులు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు వెంటనే మండల జిల్లా విద్యాధికారులు ఆశ్రమం సందర్శించి సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. లేనియెడల సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ విద్యార్థులుగా విద్యార్థులు అందరం కలుపుకొని పెద్దఎత్తున ఆందోలనలు నిర్వహించి అధికారులను అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేములకొండ వంశీ,ఫర్ధిన్ మైసొల్ల నరేందర్, జోగు శివమణి, పబ్బు ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పిఏసిఎస్ చైర్మన్‌కి ఘన సన్మానం

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పిఏసిఎస్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టి బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన మండల కేంద్రానికి చెందిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ గజమాల, శాలువాలతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్, ఇరుగు కిరణ్, కొరివి గంగయ్య, బంటు బద్రి, బొల్క సైదులు యాదవ్, ముల్కలపల్లి గణేష్,కొంగల నరేష్, మరికంటి అశోక్, మస్కపురం ప్రవీణ్, సాయి, పాల్వాయి దిలీప్, నాగయ్య,మధు గౌడ్, నకరేకంటి మధు, ఏర్పుకొండ సురేష్, రాము, మహేష్, మట్టపల్లి గంగయ్య, రాజలింగం, శ్రీకాంత్, తండు శ్రీను, మధు గౌడ్, మొరిగాల రమేష్, ఉప్పుల మహేష్, లింగాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్‌లను బిచ్చగాళ్లను చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

### సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు

### - సర్పంచ్‌ల పదవి కాలాన్ని సీఎం రేవంత్ రెడ్డి పొడగించాలి

### - 5 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పుల పాలు

### - కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సర్పంచ్‌లకు తగిన న్యాయం, గౌరవం చేకూరుతుంది



మునుగోడు, మేజర్‌న్యూస్ : సర్పంచ్‌లను బిచ్చగాళ్లను చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే దక్కుతుందని సర్పంచ్‌ల ఫోరం మండల అద్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యనిర్వహక అద్యక్షుడు కేటీఆర్ సర్పంచుల బకాయిల గూర్చి మాట్లాడుతుంటే సర్పంచ్‌లకు సిగ్గుగా అనిపిస్తుంది అని అన్నారు. సర్పంచులు గెలి చిన తర్వాత మాకు కొన్ని మాసాల పాటు చెక్కు పవర్ ఇవ్వకపోవడం చాలా బాధా కరం అని అవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు ప్రాణా లను తాకట్టు పెట్టి లక్షలాది రూపాయలు అప్పు తెచ్చి గ్రామాలు అభివృద్ధి చేస్తే ఉప సర్పంచ్‌లకి చెక్ పవర్ ఇచ్చి మమ్మల్ని ఉపసర్పంచ్‌ల కింద ఉంచడం శోచనియం అన్నారు. ఉపసర్పంచ్‌లకు సర్పంచ్‌లకు మద్యన పంచాయతీలు పెట్టి చేసిన పనుల కు బిల్లులు సజావుగా రాకుండా అనేకమైన ఇబ్బందులు గురి చేశారన్నారు. అదే విధంగా సర్పంచ్‌ల తోటి కొన్ని గ్రామాలలో సుమారు ఒక్కొక్క గ్రామపంచాయతీ కింద 45 లక్షల నుండి 50 లక్షల వరకు పెట్టుబడులు పెట్టించి రెండు సంవత్స రాలు దాకా బిల్లులు చెల్లించక సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకున్నారాన్నారు. కొంతమంది సర్పంచులు రాజీనామాలు చేసి, ఆస్తులు అమ్ముకొని, భార్య మెడల మీద నగలు అమ్ముకొన్నారు అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేస్తే సుమారు 18 మాసాల నుండి రాష్ట్ర నిధుల నుండి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా సర్పంచులను అప్పుల పాలు చేశారని ఆరోపించారు. సర్పంచ్ తోని పెట్టుబడులతోనే గ్రామాలు అభివృద్ధి చేయించుకొని సర్పంచులకు మొండి చూపించిన ఘనత గత ప్రభుత్వం బిఆర్ఎస్ దక్కుతుందన్నారు.ఇప్పటికీ కూడా సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల తాలూకు ఒక్కొక్క గ్రామ పంచాయతీకి సుమారు లక్షల రూపాయలు బకాయిలు పడి ఉన్నాయిన్నారు.సర్పంచులకు నిధులు చెల్లించకుండా సర్పంచ్‌ల మీద దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సర్పంచులుగా ఒక హెూదా గాని, ఒక ధైర్యంగా గాని, ఏ పని కూడా చేయక కేవలం మా అస్తులమ్మి, మా భూములమ్మి, మా త్యాగాలతో గ్రామాలు అభివృద్ధి చేస్తే సర్పంచ్ల మీద పెత్తనం చెల్లాయించి మమ్మల్ని బెదిరించరాన్నారు. సర్పంచ్‌లతో బలవంతంగా పెట్టుబడులు పెట్టించి లేకపోతే మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని బెదిరించారన్నారు. సర్పంచ్‌లను బజారున పడి వేసి బిచ్చగాళ్లను చేసిన ప్రభుత్వము బిఆర్ఎస్ దే అని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దయచేసి సర్పంచ్‌ల గురుంచి మాట్లాడే అర్హత ఏనాడు లేదన్నారు. ఒకవేళ సర్పంచ్‌ల గురుంచి మాట్లాడిన సర్పంచ్ లు ఊరుకోం సవాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్లకు కచ్చితంగా న్యాయం చేస్తుంది హాశాబావం వ్యక్తం చేశారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ కాలములోనే సర్పంచులకు ఒక గౌరవం, విలువలు మర్యాద ఇచ్చారను గుర్తుకు చేశారు. సర్పంచ్‌ల పదవి కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మహేష్ కుమార్‌కు ఎమెల్సీ అవకాశం కల్పించడం పట్ల హర్షం

మోత్కూర్, మేజర్‌న్యూస్ః బీసీ సామాజిక వర్గానికి చెందిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం పట్ల బీసీ



రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. తన చిన్నతనం నుంచే మహేష్ కుమార్ ఉద్యమాల లక్షణాలు అలవర్చుకొని ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులుగా, యూత్ కాంగ్రెస్ పార్టీలో వివిధ పదవులు చేపట్టి కాంగ్రెస్ వర్కింగ్ హోదాలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తనవంతు కృషి చేసినందున ఆ పార్టీ అధిష్టానం బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్‌కు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చినందున బీసీ రిజర్వేషన్ సాధన సమితి పక్షాన అభినందనలు తెలిపారు.

## ఎంపీఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి : సిపిఐ



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ లొడంగి శ్రావణ్ కుమార్ చిట్యాల తాసిల్దార్ దశరథ మెమోరాండం ఇవ్వడం జరిగింది. చిట్యాల మండలం ఎలిమినేడు గ్రామపంచాయతీ పరిధిలో కాలుష్య పరిశ్రమల మూలంగా ప్రజలు రోగాల బారిన పడడం జరుగుతుందని, జంతువులు విషపురిని తాగి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఇకనైనా కారణమైన విస్తరణ పై ప్రజాభిప్రాయ రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శిఎండి ఎండి అక్బర్, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, బొలుగురి లింగయ్య, మేకల బిక్షం, గుండాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### తెలుగువారి ఆత్మ గౌరవాన్ని

## ప్రపంచమంతా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య యాదవ్



చండూరు, మేజర్ న్యూస్ః తెలుగువారి ఆత్మ గౌరవాన్ని, ఔ న్ ౖ తా ్వ ని ్న ప్రపంచమంతా చాటి చెప్పిన మహానేత ఎన్టీ రామారావు అని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ 28 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ పార్టీ పెట్టి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించాడని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం అని ప్రజలే దేవుని నిలయమంటూ గొప్ప సిద్ధాంతంతో అధికారంలోకి వచ్చి కూడు, గూడు, గుడ్డ ఇచ్చి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆత్మ గౌరవంతో జీవించే విధంగా ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఆరాధ్యుడు ఎన్టీఆర్ అన్నారు. మహిళలకు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నాడు. సూర్యచంద్రులు ఎన్టీఆర్ ని మరువలేరని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజల్ల లింగయ్య, పార్లమెంట్ పార్టీ నాయకులు మక్కెన అప్పారావు, ఎండి ఫరీఫ్, నాయకులు గంట అంజయ్య, మారగోని పాపయ్య, తోకల యాదయ్య, కొలను వేణుగోపాల్ రెడ్డి, కావలి భిక్షం, సాయం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.టి.ఆర్.వర్ధంతి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సంక్షేమానికి నాంది పలికింది స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేపు బాల నరసయ్య తెలియజేశారు. గురువారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పట్టణ శాఖ, మండల శాఖ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి 28వ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడడం జరిగింది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన సిద్ధాంతంతో సమానతకు సంక్షేమానికి పెద్ద పీట వేసి ఆత్మగౌరవ పోరాటంతో తక్కువ సమయంలో ముఖ్యమంత్రి పీఠం అధిరోహించి దేశ రాజకీయాలను సంచలన సృష్టించినటువంటి వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కళెం బాబురావు గౌడ్, భువనగిరి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి, తుర్కపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ గుండా భాస్కర్, మోటకొండూరు మండల పార్టీ కార్యదర్శి గడ్డం అంజయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడపల్లి సత్తయ్య, కోలా వెంకటేష్, శేషగిరిరావు, బిట్టు కిషోర్, బాలయ్య గౌడ్, దుర్గపతి కృష్ణ, నగేశ్ పాల్గొన్నారు.

**చింతపల్లి :** స్వర్గీయ ఎన్‌టి రామారావు 28వ వర్ధంతి సందర్భంగా చింతపల్లి



మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. నాగార్జునసాగర్ హైవే వి.టి.నగర్.(మాల్)లో మండల పార్టీ అధ్యక్షులు వుప్పల రమేష్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు కుకుడాల శ్రీనివాసు, మండల పార్టీ ప్రతినిధి యాదయ్య, మండల నాయకులు దోటి సంతోష్, సీనియర్ నాయకులు రావిరాల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డగోని పెద్దయ్య, సుంకోజు జగన్మోహన్ చారి, తక్కల్లపల్లి జంగయ్య, పెరికేటి యాదగిరి చారి, కానుగుల సత్తయ్య, ఏదుల బాలయ్య, ఏదుల సాలయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

**నల్గొండ టౌన్ :** నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీ.శే. నందమూరి తారకరామా రావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎన్.టి. ఆర్. చిత్రపటానికి, హైదరాబాద్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తుమ్మల మధుసూదన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్టీఆర్ సామజికంగా, రాజకియంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం, మహిళల సమాన హక్కుల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టి వారి అభివృద్ధికి కృషి చేసిన మహానుభావులు.ఆయన చేపట్టిన కార్యక్రమాలు తెలుగు ప్రజలు జీవితంలో ఒక మైలు రాయిగా నిలిచి పోయాయి.తెలుగు ప్రజలు ఉన్నన్ని రోజులు ఎన్టీఆర్ వారి గుండెల్లో నిలిచి పోతారు, ఆయన బాటలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు, వారి ఆశయాలు నెరవేర్చుటకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికారప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి ఎం.కె.ఐ.సిద్ధిక్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నాయకులు బక్కతోళ్ల ఇస్తారి, ఎం.ఏ.రఫీక్, తేలు రవి, కంచనపల్లి క్రాంతి, భూతం వెంకటయ్య పాల్గొన్నారు.



**తిరుమరగిరి సాగర్ :** మండలంలోని నాయకుని తండాలో నందమూరి తారక రామారావు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు 28వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని విశ్వమంతా చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. ఎన్టీ రామారావు అంటే నవరసాలకు అలంకారమని నటసింహ, ఎన్టీఆర్ నిబద్ధతకు నిదర్శనం. దివంగత ముఖ్యమంత్రి తెలుగు జాతి అస్తిత్వ పతాక, తెలుగు నేల జవసత్వ ప్రతీక, ఒకే ఒక జీవితం.... రెండు తిరుగులేని



చరిత్రలు కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో అద్వితీయ విజయానికి ప్రతీక ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సపావత్ చౌహన్, నరసింహ, సేవా, రమేష్, నవీన్, పాండు, రంగప్రభ, రంగసాయి, దస్రు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి టౌన్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు భాషను



ప్రపంచ నలుమూలలకు ప్రకాశింప జేసిన గొప్ప రాజకీయ దురందురుడు స్వర్గీయ తారకరామారావు 28వ వర్ధంతిని భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము భువనగిరి పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్తా ఆద్వర్యంలో జరిగినది.ముందుగా అయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దూసరి చంద్రశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి మాటూరి శ్రీనివాస్, పార్లమెంట్ తెలుగు రైతు కార్యదర్శి నాయిని విద్యా సాగర్, మాజీ కౌన్సిలర్ మట్ట రవి, నాయకులు మాటూరి అంజనేయులు, సైదులు, యాదిరెడ్డి, సంజీవ, మల్లయ్య, కోటేష్, సాధు తదితరులు పాల్గోన్నారు.

**వలిగొండ :** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ



నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో తెలుగదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలని గుర్తు చేసుకొని తెలంగాణలో ఉన్న పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్య విలువలను అందించారని, జనతా వస్త్రాలు రెండు రూపాయలకు కిలో బియ్యం వంటి వినూత్న పథకాల ద్వారా ప్రజలకు సేవ చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్లూరి నవీన్ కుమార్ గంగపురాం శ్రీనివాస్, గంటి నరేంద్ర బాబు గూడూరు మోహన్ రెడ్డి, ఎల్మినేటి మల్లారెడ్డి, వట్టిపల్లి స్వామి, బండారి రాజు, వేముల రాములు తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో స్వర్గీయ



నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు రేగుబాల నరసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని, కీర్తిని పెంచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని, తెలుగు ప్రజలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, సంక్షేమంగా ఎదగడానికి కృషి చేసిన మహనీయుడని దేశ రాజకీయాలను సైతం మలుపు తిప్పిన ఏకైక రాజకీయ నాయకుడు ఎన్టీఆర్ మాత్రమేనని రెండు తెలుగు రాష్ట్రా ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుని ఆశయ సాధనాల కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొలాసు వెంకటేష్, గుండ్ల భాస్కర్, మచ్చ నరసింహ గౌడ్, కళ్లెం బాబురావు, కుర్న బాబు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు



నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు, మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిడిపి రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ్, తెలుగురైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఒక యుగపురుషులు అని తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహానుభావుడు అని బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీని స్థాపించారని, రాపోలు నర్సింహ్, తాళ్ళపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టి.యన్. యస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటిగణేష్, తెలుగుయువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, బి.సి సెల్ మండల అధ్యక్షులు పున్న వెంకటేశం,రైతు నాయకులు మామిడి పద్మారెడ్డి, నాయకులు పోచబోయిన నరసింహ్, బత్తుల సత్యం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, దిండిగాళ్ల రాములు, గోసిక చక్రపాణి, గాదె జానీ, సాయని శేఖర్, గంజి వీరయ్య, కొంపల్లి వీరేశం, రాపోలు బలరాములు, నీల నరేష్, నీల హరిబాబు, అయిలయ్య, వడ్లకొండ సత్తయ్య,మాంధ్ర మల్లేశం, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్.టి.రామారావు పేద వర్గాలకు



చేసిన సేవలను సూర్యచంద్రులు ఉన్నంతవరకు మరవలేమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. గురువారం మునుగోడు టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జక్కలి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీ పెట్టి 9 నేలలోనే అధికారంలోకి వచ్చి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పి ఎన్టీఆర్ చరిత్ర సృష్టించాడని పేర్కొన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలను కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం అని ప్రజలే దేవునిలంటూ గొప్ప సిద్ధాంతంతో అధికారంలోకి వచ్చి కూడు గూడు గుడ్డ ఇచ్చి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఆరాధ్యుడు ఎన్టీఆర్ అన్నారు. మహిళలకు బీసీలకు రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు,మండల నాయకులు మొగుదాల లక్ష్మీనారాయణ, బొడ్డు పెళ్లి సత్తయ్య,పందుల నరసింహ, కొలను వేణుగోపాల్ రెడ్డి, దుబ్బాక స్వామి,రాములు,రవీందర్ పాల్గొన్నారు.

**మునగాల :** మండల కేంద్రంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నాదేళ్ళ గోపాల రావు ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.తెలుగు దేశం పార్టీ స్థాపించి ప్రజల్లో చైతన్యం తెచ్చిన యుగ పురుషుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడి పర్తి మోహన్ రావు, జంగిలి గోపి యాదవ్, దేవినేని రాఘవేందర్ రావు,షేక్ సైదా, వేట అశోక్,కాశయ్య, గురునాథం,దుర్గయ్య పాల్గొన్నారు.



ట్రినిటీ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో

# మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు జన్మదిన శుభాకాంక్షలు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధి ట్రినిటీ స్కూల్ ఆవరణలో గురువారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పుట్టినరోజు సందర్భంగా తమ పాఠశాల ఆవరణలో చైర్మన్ వెన్ రెడ్డి రాజుకు ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మైనార్టీ గురుకుల ప్రవేశాల కొరకు 'దరఖాస్తుల స్వీకరణ

### - హుజూర్‌నగర్ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎండి. రెహనా

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 సం"ల ప్రవేశాల కోసం 'దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హుజూర్‌నగర్‌మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎండి. రెహనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనార్టీ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో 2024-25 విద్యా సంవత్సరానికి పూర్తిగా 6,7,8 తరగతితో 'ేక్‌లాగ్ మైనార్టీ సీట్ల భర్తీ చేయుటకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఎంఇసి, సిఇసి లలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా జనవరి 18 నుండి ఫిబ్రవరి 6వరకు దరఖాస్తు చేయవచ్చునని లేదా స్వయంగా పాఠశాలకు వచ్చి ఆ'దార్‌కార్డు వివరాలు అందజేసి అడ్మిషన్ ఉచితంగా పొందవచ్చు అన్నారు. మైనార్టీ పాఠశాల 5వ తరగతిలో మొత్తం సీట్ల సంఖ్య 80 వాటిలో మైనార్టీ కోటా 60, నాన్ మైనార్టీ కోటా 20,అలాగే మైనార్టీ కళాశాలలో మొత్తం సీట్ల సంఖ్య 80 వాటిలో మైనార్టీ కోటా 60,నాన్ మైనార్టీ కోటా 20 ఖాళీలను అన్‌లైన్ లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని ప్రిన్సిపల్ ఎండి. రెహనా తెలిపారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్‌పిఎల్ ఫ్యాక్టరీని మూసివేయాలి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : ఎవరు అధికారంలో ఉంటే ఆ ప్రజా ప్రతినిధులను, అధికారులను మచ్చిక చేసుకొని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎస్ పి ఎల్ యాజమాన్యం ఈ ప్రాంత ఖనిజ సంపదను, దోపిడీ చేస్తూ, బ్లాస్టింగ్ లతో మండలంలోని లక్ష్మీపురం, సర్వారం, కీతవారిగూడెం గ్రామాల ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఈ క్రషర్ మిల్లు కు ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకొని మిల్లును మూసి వే యించాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆయా గ్రామాలలో మిల్లు చేసే బ్లాస్టింగ్ వలన ఇండ్లు కూడా నెర్రలు బారి పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ కంపెనీ వెదజల్లే దుమ్ము, దూళికి పంట పొలాలు కూడా దెబ్బ తింటున్నాయి. ప్రజలు ఆ గాలి పీల్చడం వలన అనేక రకాల వ్యాధులకు గురి అవుచున్నారు. ఎస్ పి ఎల్ కంపెనీ అక్రమాల పై సిపిఐ ఆధ్వర్యంలో గతంలో నిరసనలు పోరాట కార్యక్రమాలు నిర్వహించాము. అధికారులు ఇప్పటికైనా ఎస్‌పిఎల్ అక్రమాల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. లేని యెడల సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిలర్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, చేవా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దత్తాయిపల్లి గ్రామ పంచాయితీ ల్యాండ్ కబ్జాపై విచారణ జరిపిన అధికారులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ పేర రిజిస్ట్రేషన్ చేసిన ఒక ఎకరం ముప్పై ఐదు గుంటల భూమిని అక్రమంగా కబ్జా చేసి గేటు బిగించి భూమి చుట్టూ ఫినిషంగ్ చేసుకున్న శ్రీని డెవలపర్స్, యాదాద్రి హిల్స్ వెంచర్ యాజమాన్యం పై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో అడిష్నల్ కలెక్టర్ భాస్కర్ రావుకు తుర్కపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ బుధవారం చేసిన ఫిర్యాదు మేరకు గురువారం రెవెన్యూ, పంచాయితీ కార్యదర్శి నర్సింహులు వెళ్లి విచారణ నిర్వహించారు. గ్రామస్తులు, చుట్టు ప్రక్కల రైతుల స్టేట్‌మెంట్ లు రికార్డ్ చేసుకొని రిపోర్ట్ ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారు వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పేర రిజిస్ట్రేషన్ చేసిన పది శాతం భూమి ఒక ఎకరం ముప్పై ఐదు గుంటల భూమిని వెంచర్ యాజమాన్యం అక్రమంగా దౌర్జన్యంగా ఆక్రమించిన గేటును, ఫినిషింగ్ లను వెంటనే తొలగించాలని విచారణ అధికారులను ముక్త కంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొప్ప సిద్ధా రెడ్డి, వార్డు సభ్యుడు జేరి పోతుల చంద్రయ్య, నాయకులు, గ్రామస్తులు, రైతులు, దాన బోయిన మల్లేశం, దేవరుప్పల బాలయ్య, గొప్ప చంద్రా రెడ్డి, దార్ల దుర్గయ్య, గొప్ప రాం రెడ్డి, దానబోయిన వెంకటేష్, ఎద్దు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన

# "ఆరు గ్యారంటి"పథకాలను వెంటనే అమలు చేయాలి

### - నరసింహ

భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ : ఇటీవల ఎన్నికలలో భాగంగా కాంగ్రేస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారంటి"పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా భువనగిరి మండల పరిదిలోని చీమలకొండూరు గ్రామములో గ్రామశాఖ రావుల పోషయ్య ఆధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంనుకు దయ్యాల నరసింహ పాల్గోని మాటలాడుతు "ఆరు గ్యారంటి"పథకాల హమీతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చినదని,అందుకు వెంటనే అమలు చేయాలని కోరారు.2 హమీలను అమలు చేసి నేటికి రైతులకు రైతు బందుగాని ,రుణమాఫీగాని చేయలేదని అన్నారు.గ్రామమములో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు 491 కుటుంబాలు ధరఖాస్తు చేసుకున్నారని తెల్పారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిచాలని కోరారు. ఈ కార్యక్రమములో పల్లెర్ల అంజయ్య, ఢైబోయిన వెంకటేశ్,ఇర్లపల్లి ముత్యాలు, బోడ అంజనేయులు, రావుల కిష్టయ్య తదితరులు పాల్గోన్నారు.

# బిఎల్‌ఓలకు అవగాహన

కనగల్, మేజర్‌న్యూస్: మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలకు తాసిల్దార్ జ్యోతి గురువారం అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదు చేసుకునే వారు 18 సంవత్సరాల నుండి ఫామ్ 6ను నింపాలన్నారు. ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేవారు ఫామ్ 18ని నింపి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్లను నమోదయ్యే విధంగా బిఎల్వోలు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ యాదయ్య, విజ్ఞేశ్వర రెడ్డి, రాములు, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లి కేవీకేలో పట్టు రైతులకు నైపుణ్యాత శిక్షణ

గరిడేపల్లి, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పట్టు పురుగుల పెంపకం చేపడుతున్న, సెరికల్చర్ పై ఆసక్తి గల రైతులకు కేవీకే గడ్డిపల్లి లో మూడు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని కేంద్రీయ పట్టు పరిశోధనా కేంద్రం, రీజినల్ రీసెర్చ్ సెంటర్, ములుగు వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు కేవీకే ఇంచార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ డి. నరేశ్ తెలిపారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శ్రీ యస్ వీర కుమార్, అసిస్టెంట్ ఆఫ్ సెరికల్చర్, సూర్యాపేట జిల్లా వారు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంపట సాగు చేయడానికి మల్బరీ ఎంతో అనుకూలంగా ఉంటుందని, అధిక ఆదాయం పొందవచ్చునని అన్నారు. అలాగే పట్టు ఉత్పత్తి మార్కెటింగ్ అంశాల పై జిల్లాలోని ఎంపిక చేసిన రైతులకు కేవీకే ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥ వినోద్ యాదవ్, ప్రిన్సిపల్ సైంటిస్టు మాట్లాడుతూ మన దేశంలో పట్టు ఉత్పత్తి 36 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి అయితే డిమాండ్ మాత్రం 60 వేల టన్నులు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త టీ మాధురి, డా॥ రాఘవేందర్, గుయామని, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్లు సకాలంలో పంపిణీ చెయ్యాలి

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఆసరా పెన్షన్లు సకాలంలో పంపిణీ చెయ్యకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. రాష్ట్రంలో వెంటనే ఆసరా పింఛన్లు పంపిణీ చే యాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల పరిధిలో గుంపుల గ్రామంలో కళ్లకు గంతలు కట్టుకొని నల్ల బ్యాడ్జీతో నిరసన తెలిసిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జనవరి 18వ తేదీ వచ్చిన డిసెంబర్ నెల పింఛన్లు నేటికి పంపిణీ చెయ్యని నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ తీరు దురదృష్టకరమని రాష్ట్రంలో పింఛన్లు సకాలంలో రాక వృద్ధులు, వితంతువుల, వికలాంగులు నరకయాతన అనుభవిస్తుంటే నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తుండటం బాధాకరమని రాష్ట్రంలో ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి ఆరవ తేదీలోపే ఆసరా పెంఛన్లు పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు ఆరు వృద్ధులు వితంతువులు గీత కార్మికులు బీడీ కార్మికులకు నాలుగు వేల పెన్షన్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# పేద ప్రజల దేవుడు ఎన్టీఆర్......

### హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్

గరిడేపల్లి, మేజర్‌న్యూస్: కొన్ని వర్గాల చేతిలోనే ఉన్న అధికారాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ వర్గాలకు అందించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తిచంబడ్డాడని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గురువారం ఎన్టీఆర్ 28 వవర్ధంగి సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన 30 రూపాలయ పింఛన్ ని పాలకులు పెంచుకుంటూ వచ్చిన విషయాన్ని ప్రజానీకం గుర్తించాలన్నారు. ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కులను కల్పించి అన్నగా పిలిపించుకున్నాడు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపు నిచ్చారు. తెలుగుదేశం గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కీసర నాగయ్య ఈ కార్యక్రమంలో గరిడేపలిల మండల ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు గౌడ్ టిఎన్టీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి, హుజూర్‌నగర్ మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తాల కన కరత్నం, తురక గోపి, హుజూర్‌నగర్ పట్టణ గౌరవ అధ్యక్షులు తమ్మి శెట్టి రాములు, చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు మేకల రామారావు యాదవ్, ఎల్లుబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

# చౌటుప్పల్ మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

### - తన జన్మదిన వేడుకలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

### - పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు మున్సిపల్ చైర్మన్ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచుతున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు నా జన్మదినం సందర్భంగా దుస్తులు పంచడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. ఇప్పటికే చౌటుప్పల్ మున్సిపాలిటీని 80% నా యొక్క పాలక వర్గంతో కలిసి అభివృద్ధి చేశామని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న 20 శాతం అభివృద్ధిని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఇరుకుగా ఉన్న తంగడ పల్లి రోడ్డును డబుల్ లైన్‌గా తీర్చిదిద్దామని, వ్యాపార సముదాయంగా నిత్యం రద్దీగా ఉండే చిన్న కొండూరు రోడ్డును సైతం రాబోయే రోజుల్లో విస్తీర్ణం చేసి ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూస్తామని తెలిపారు. గాంధీ పార్కును మరియు చౌటుప్పల్ ఊర చెరువును, నాగులకుంటను సుందరీకరణ చేస్తామని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజల ఆశీస్సులు తమకు ఉన్నాయని. మునుముందు ప్రజలందరి ఆశీస్సులతో చౌటుప్పల్ మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. అనంతరం అమ్మానాన్న అనాధ ఆశ్రమంలో మానసిక అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కమిషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, నాయకులు ముప్పిడి సైదులు గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, గోషిక వినయ్, బొంగు శ్రీనివాస్, గోశిక రవి, చౌటుప్పల్ పుర ప్రముఖులు, పారిశుద్ధ కార్మికులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై వినతి పత్రం అందజేత



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సమస్యల పరిష్కారం కోసం ప్రిన్సిపాల్, అధ్యాపకులు గురువారం ఎమ్మెల్యే పద్మావతికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే పద్మావతి స్పందిస్తూ మంత్రి ఉత్తమ్ సహాయంతో పరిష్కరిస్తానని వివరించారు.

### తెలంగాణ రాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్

# డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఐఏఎన్‌టియుసి 2024 డైరీ, క్యాలెండర్, ఆవిష్కరణ మహోత్సవం గురువారం ఆర్టీసీ కళాభవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.

# రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

### ఎమ్మెల్యే మందుల సామేల్



మోత్కూర్, మేజర్ న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో బీటీ డబుల్ రోడ్డు విస్తరణ పనులను సిసి రోడ్ వేసేలా ప్రతిపాదనలు పూర్తి చేసి వెంటనే పనులను ప్రారంభించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అధికారులను ఆదేశించారు. మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై గురువారం ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన డబుల్ రోడ్డు విస్తరణ పనులను ఓ ప్రణాళిక అంటూ లేకుండా చేపట్టారని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోకుండా తాత్కాలికంగా బీటీ రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం బీటీ రోడ్డు వేసేలా 4 కోట్లతో పనులు ప్రారంభించారని, ఆ పనులు కూడా కొంతమేర మట్టి తవ్వి కంకర పోసి వదిలేసినందుకు అధికారులు వెంటనే ఆ పనులను నిలిపి వేసి ప్రస్తుత రేటు ప్రకారం సీసీతో కిలో మీటర్ న్నర డబుల్ రోడ్డు వేసేందుకు ఏడు కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు చెప్పారని అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించినట్లు చెప్పారు. మూడు ప్రదేశాల్లో కల్వర్టు కూడా నిర్మించాలన్నారు. దీర్ఘకాలం ఉండే విధంగా సైడ్ డ్రైట్లు, కల్వర్టుల నిర్మాణాలు పకడ్బందీగా చేసి రోడ్డు విస్తరణ పూర్తి చేయాలన్నారు. మార్చి నెలాఖరు వరకు రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. రోడ్డు విస్తరణలో ఇంకా 42 ఇండ్లు తొలగించాల్సిందని ఈ నెల 22 వరకు వారు తొలగించుకునేలా చూడాలని, ఒక వేళ తొలగించుకోకుంటే మున్సిపల్ అధికారులే తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణ కోసం 72 కరెంటు స్తంభాలను విద్యుత్ శాఖ తొలగించాల్సి ఉందని అందుకు 45 లక్షల విద్యుత్ శాఖకు చెల్లించారని, 10 రోజుల్లో ఆ స్తంభాలు తొలగించి కొత్త లైన్లు వేయాలని సూచించారు. ప్రజలు సహకరించాలని కోరారు. 4 కోట్లతో నిర్మిస్తున్న కొత్త మున్సిపల్ భవనం గెస్ట్ హౌస్ ప్రాంతంలో కట్టడం కంటే పాత మున్సిపల్ భవనం స్థలంలోనే నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని తేలకంటి గూడెంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ బ్రాంచ్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి సమక్షంలో గురువారం కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు పరీక్షలు, ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, ఆకుల శశిధర్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాములు, మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా దశరథ రెడ్డి, గ్రామ సర్పంచ్ బోగారి రాంబాబు, కార్యదర్శి శ్రీజ, వార్డ్ మెంబర్లు రామస్వామి, వెనమల అంజయ్య, సిబ్బంది హుస్సేన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బెజ్జంకి సేవలు మరువలేనివి

### - కొడారి వెంకటేశ్

భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని బస్వాపూరం గ్రామానికి చెందిన బెజ్జంకి వెంకట నర్సింహరెడ్డి మరువలేనివి అని సామాజిక వేత్త కొండారి వెంకటేశ్ అన్నారు. ఈ సందర్బంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఆనంతరం గ్రామములోని అంగన్వాడీ కేంద్రాలలో పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్బంగా కొడారి మాటలాడుతు 1982 నుండి 1987 వరకు సర్పంచ్‌గా గ్రామ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినారని, బస్వాపూరం నుండి ముత్తి రెడ్డి గూడెం వరకు రోడ్డు వేయించినారని,అదేవిదంగా గ్రామములోని పాఠశాలకు కొంత భూమిని విరాలంగా ఇచ్చారని కొనియాడినారు. ఈ కార్యక్రమములో వికలాంగుల పరిరక్షణ కమీటి జిల్లా డైరెక్టర్ మచ్చ ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.

# పిఆర్‌టీయు నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లో గురువారం పిఆర్‌టీయు మండ ల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా స్థానిక ఎంఈఓ సలీం షరీఫ్ ముఖ్య అథిథిగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడుతు ప్రభుత్వ విద్యారంగ పరి రక్షణ కు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామినేని శ్రీనివాస్,మండల అసోసియేట్ అధ్యక్షులు సాధు బ్రహ్మానంధం,మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ శైలజా,మండల కార్యదర్శి చిన్నపంగు వెంకటేశ్వర్లు,ఎం. శ్రీకళా,ఎం చైతన్య,డి సరళా దేవి,బత్తిని శ్రీనివాసరావు, షేక్ మిరాజుద్దీన్,జి వెంకటేశ్వర్లు,అహల్యా దేవి,యరగాని వెంకన్న,వీసాలకోటయ్య,కె వెంకట రమణ,పాఠశాల ఏస్ఓ వెంకట రమణ,విజయ,అనీత, కనీస్ ఫాతీమా,సిహెచ్ సునీత, ఊర్మిల,అనీత,శైలజా,స్వాతి,సంధ్యారాణీ,గంగా భవాని పాల్గొన్నారు.

# విహెచ్‌పిఎస్ మండల కమిటీ ఎన్నిక

### నూతన అధ్యక్షునిగా నూకపంగు గుర వయ్య, ప్రధాన కార్యదర్శిగా తూము వెంకటేశ్వర్లు

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండల విహెచ్‌పిస్ నూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీదూర్యాపేట జిల్లా ఇంచార్జి తూరుగంటి అంజయ్య,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రథినిధి ఏపూరి రాజు మాదిగ తెలిపారు. గురువారం మండల కేంద్రం లో విహెచ్‌పిఎస్,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఎమార్పీఎస్ ను బలోపేతం చేసే విధంగా నూతన మండల కమిటీ లు వేస్తున్నట్లు తెలిపారు. విహెచ్‌పిఎస్ నూతన మండల కమిటీ అధ్యక్షునిగా వ ల్లాపురం కు చెందిన నూకపంగు గుర్వయ్య,మండల ప్రధాన కార్యదర్శిగా తూము వెంకటేశ్వర్లు,ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. మండలం లొ అన్ని గ్రామాల్లొ కమీటీ లను మండల అధ్యక్ష కార్యద ర్శులు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమం లొ ఎమ్మార్పీస్,ఎంఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామలిమగేశ్వర హనుమాన్ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

మునగాల,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని శ్రీరామ లిమగేశ్వర హనుమాన్ దేవాలయ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా తూముల వీర స్వామి,గౌరవ అధ్యక్షులుగా నల్లాపాటి శ్రీనివాస్,కందిబండ సత్యనారాయణ,కొప్పుల వెంకట నర్సింహా రెడ్డి, గౌరవ సలహాదారులు గా కాసర్ల కోటేశ్వరావు,చింతకాయల ఉపేందర్,,ఉపాధ్యక్షులు గా ఉప్పుల జానికి రెడ్డి,ప్రధాన కార్యదర్శి గంధం అంజయ్య,సహాయ కార్యదర్శి వేట శేఖర్,కుప్పిరెడ్డి నవీన్ రెడ్డి,కోశాధికారి మరువాడ ఆంజనేయ శర్మ,కమీటీ సభ్యులు ఎన్నికయ్యారు.

# మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే నివాళి

చివ్వెంల, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని వట్టిఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రౌతు రాఘువ రావు అనారోగ్యంతో మరణించగా గురువారం మాజీ ఎంపీపీ రౌతు రాఘువ రావు తో కలిసి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, వై వెంకటేశ్వర్లు, దారావత్ బాబు నాయక్, రౌగు రవీందర్ రావు, మండల కో ఆప్షన్ షేక్ దస్తగిరి, మాజీ ఎంపీటీసీ పబ్బు సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అనంతుల కుటుంబానికి పరామర్శ


## నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం గ్రామానికి చెందిన అనంతుల చెన్నారెడ్డి మృతిచెందగా గురువారం ఆలేరు మాజీ ప్రభుత్వ విప్, మైలారిగూడెం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతుల చెన్నారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైలారిగూడెం ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి,బండి ముత్యాలు, కాదూరి వెంకటేష్, గౌడ యాదగిరి, గుండ్లపల్లి శ్రీను,భాస్కర్ రెడ్డి ఉన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 44,21,170.

# టియుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల టియు టిఎఫ్ ఆద్వర్యంలో ఉపాధ్యాయులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపిక బహూకరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం టియు టిఎఫ్ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈసందర్భంగా టియు టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉయ్యాల భిక్షమయ్య మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల దృష్టి పెట్టి త్వరగా పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని, త్వరగా అన్ని సంఘాలతో సమావేశం నిర్వహించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టియు టిఎఫ్ నాయకులు బాణాల రాంరెడ్డి, కుమ్మరికుంట్ల కృష్ణయ్య, పంతంగి సత్తయ్య, సూరిబాబు, పాల్వంచ హరికిషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కరపత్రాల ఆవిష్కరణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం యాదగిరిగుట్ట మండలం కురుమ సంఘం అధ్యక్షులు కౌడే మహేందర్ అధ్యక్షతన చండీయాసదనంలో కురుమ సంఘం, వివిధ గ్రామాల అధ్యక్షులు, గొర్రె కాపరి సంఘం అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు అందరూ సమావేశమైనారు. ఇట్టి సమావేశంలో కురుమ సంఘం జిల్లా కమిటీ తరఫున బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌ని పౌర సన్మానం చేయడానికి యాదగిరిగుట్ట మండల కమిటీ తీర్మానించడమైనది. క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. జనవరి 20వ తారీకు నాడు లింగ బసవ ఫంక్షన్ హాల్‌లో సమావేశం. ఇట్టి కార్యక్రమానికి సభ్యులు కొక్కెలకొండ దేవేందర్ జనరల్ సెక్రటరీ, కర్రె లక్ష్మణ్ పట్టణ అధ్యక్షులు, ఎడపల్లి పర్వతాలు మండల కమిటీ, జిట్ట సాగర్ కురుమ సంఘం అధ్యక్షులు, తోటకూరి యాదయ్య, దొడ్డి రవి, ఉపసర్పంచ్ మహేందర్, బొట్టు స్వామి, మచ్చు సత్తయ్య, బైర శ్రీరాములు, సిద్ధులు, గౌరయ్య, వివిధ గ్రామాల కురుమ సంఘం అధ్యక్షులు, గొర్రె కాపర్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎంపీఎల్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణ అడ్డుకుంటాం

## బిఆర్ఎస్ నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీఎల్ పరిశ్రమను విస్తరించాలని రేపు పరిశ్రమ వద్దా చేపట్టే ప్రజాభిప్రాయా సేకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య ఎంపీపీ కొలను వెంకటేష్ మాట్లాడుతూ ఈ పరిశ్రమను ఆశీర్వాద్ అనే పేరుతో నడిపేవారని, ఇక్కడి ప్రజలు పరిశ్రమ నుండి వెదజల్లే కాలుష్యం వల్ల అనేక ఇబ్బందులు గురయ్యారని, వ్యవసాయానికి సాగు చేయడానికి వీలు లేకుండా భూమి నల్ల గామారేదని,పశువులు,మూగజీవాలు చనిపోయాని అన్నారు.పరిశ్రమ వెదజల్లే కాలుష్యం తో భూగర్భ జలాలు కూడ పనికి రాకుండా అయ్యేవని సాగు, త్రాగు నీరు పూర్తిగా కలుషితం కావడంతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యేవారు. ఇక్కడి ప్రజలు కోర్టుకు వెళ్లి పరిశ్రమను మూసి వేయించారాని, మళ్ళీ అదే పరిశ్రమను పేరు మార్చి మళ్ళీ పెట్టాలని చూస్తున్నారని అన్నారు. రైతులకు,ప్రజలకు హాని తలపెట్టే ఏ పరిశ్రమ పార్టీ అడ్డుకుంటుందని అన్నారు. పరిశ్రమ విస్తరణ కు రేపు చేపట్టే ప్రజాభిప్రయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుంకరీ యాదగిరి, కల్లూరు మల్లారెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షులు కొలను సతీష్,దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు జీనుకల ప్రభాకర్, ఉపసర్పంచ్ లు బాతరాజు రవీందర్, ఆనగంటి కిరణ్,వెలిమినేడు బి అర్ ఏస్ పార్టీ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం, నాతి శ్రీనివాస్, మండల పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ నరేందర్, మేడి ఉపేందర్, అంతటి శివ, రఘుమా రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ గంగాచారి కుటుంబానికి

# లారీ డ్రైవర్ల యూనియన్ అండగా ఉంటుంది

నడిగూడేం,మేజర్‌న్యూస్:లారీ డ్రైవర్ గంగా చారి కుటుంబానికి లారీ డ్రైవర్ల యూనియన్ అండగా ఉంటుందని యూనియన్ నాయకులు మాజీ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రం లో గంగా చారి దశ దిన కర్మ లో పాల్గొని నివాళులు అర్పించారు.గంగా చారి డ్రైవర్ గా ఎంతో మందికి డ్రైవింగ్ నేర్పించి ఉపాధి కల్పించారని చారి సేవలను స్మరించారు.గంగాచారి చిత్ర పటానికి



పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో నాయకులు వీరాంజనేయులు,లాల్ బేగ్ తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి

# ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి

## బోయిని చంద్రమౌళి



దేవరకొండ, మేజర్‌న్యూస్ : నేడు జనవరి 19 శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణంలోని స్వరాజ్ మైదానంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 206 అడుగుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అన్ని ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కరిస్టులు, సామాజిక కార్యకర్తలు, అన్ని సామాజిక వర్గాల ప్రజలందరి కోసం ఎంతగానో శ్రమించి దేశంలోని అన్ని వర్గాల ప్రజలంద రి కోసం రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులు కల్పించాడని ఇలాంటి సమన్యాయ మూర్తిని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకొన్నాయి అన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ ఒకరినొకరు గౌరవించుకుంటూ సమాజ అభివృద్ధికై, సామాజిక న్యాయానికై పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రపం చానికి ఆదర్శంగా నిలిచినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతి ఎత్తైన విగ్రహంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంగా నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

# పలు పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో



చిట్యాల, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. చిట్యాల పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాన్ని డీఈవో ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని విద్యార్థులకు చదవడం, రాయడం,గణిత ప్రక్రియలు ప్రతి ఒక్క విద్యార్థి చేసేలా ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమాన్ని అమలు చేస్తూ వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో వాళ్ల తల్లిదండ్రులతో మాట్లాడారు. వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేక ప్రేమానురాగాలు చూపాలని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం అమలు పై పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్.ఎం కే.కరుణాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం జి.స్లీవమ్మ భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు ఏ. గీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.